# ద్వితీయోపదేశ కాండము 24వ అధ్యాయము

## నానావిధమయిన కట్టడలు

1 ఒకడు స్త్రీని పరిగ్రహించి ఆమెను పెండ్లిచేసికొనిన తరువాత ఆమెయందు మానభంగసూచన ఏదో ఒకటి అతనికి కనబడి
నందున ఆమెమీద అతనికి ఇష్టము తప్పినయెడల, అతడు ఆమెకు పరిత్యాగ పత్రము వ్రాయించి ఆమెచేతికిచ్చి తన యింటనుండి
ఆమెను పంపివేయవలెను. 2 ఆమె అతని యింటనుండి వెళ్లిన తరువాత ఆమె వేరొక పురుషుని పెండ్లి చేసుకొనవచ్చును. 3 ఆ రెండవ
పురుషుడు ఆమెను ఒల్లక ఆమెకు పరిత్యాగ పత్రము వ్రాయించి ఆమె చేతికిచ్చి తన యింటనుండి ఆమెను పంపివేసిన యెడల నేమి,
ఆమెను పెండ్లిచేసికొనిన పిమ్మట ఆ రెండవ పురుషుడు చనిపోయిన యెడల నేమి4 ఆమెను పంపివేసిన ఆమె మొదటి పెనిమిటి ఆమెను
పెండ్లిచేసికొనుటకై ఆమెను మరల పరిగ్రహింపకూడదు. ఏలయనగా ఆమె తన్ను అపవిత్రపరచుకొనెను, ఖీ అది యెహోవా సన్నిధిని
హేయము కనుక నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న దేశమునకు పాపము కలుగుకుండునట్లు మీరు అలగు
చేయకూడదు 5 ఒకడు క్రొత్తగా ఒకదానిని పెండ్లిచేసికొని సేవలో చేరిపోకూడదు. అతనిపైన యే వ్యాపారభారమును మోపకూడదు.
ఏడాదివరకు తీరికగా అతడు తన యింట ఉండి తాను పరిగ్రహించిన భార్యను సంతోషపెట్టవలెను. 6 తిరగటినైనను తిరగటిమీద దిమ్మ
నైనను తాకట్టు పట్టకూడదు. అది ఒకని జీవనాధారమును తాకట్టుపట్టినట్లే. 7 ఒకడు ఇశ్రాయేలు కుమారులైన తన సహోదరులలో
నొకని దొంగిలుట కనుగొనబడిన యెడల అతడు వానిని తన దాసునిగా చేసికొనినను అమ్మినను ఆ దొంగ చావవలెను. ఆలాగు చేసిన
యెడల ఆ చెడుతనమును మీ మధ్యనుండి పరిహరించుదురు. 8 కుష్ఠరోగ విషయము యాజకులైన లేవీయులు మీకు బోధించు
సమస్తమును చేయుటకు బహుజాగ్రత్తగా ఉండుడి. నేనువారి కాజ్ఞాపించునట్లు చేయుటకు మీరు జాగ్రత్తగా నుండుడి. 9 మీరు
ఐగుప్తులో నుండి వచ్చినప్పుడు త్రోవలో నీ దేవుడైన యెహోవా మిర్యామునకు చేసిన దానిని జ్ఞాపకముంచుకొనుడి. 10 నీ పొరుగువానికి
ఏదైనను నీవు ఎరువిచ్చినయెడల అతనియొద్ద తాకట్టు వస్తువు తీసికొనుటకు అతని యింటికి వెళ్లకూడదు. 11 నీవు బయట నిలువ
వలెను. నీవు ఎరువిచ్చినవాడు బయటనున్న నీయొద్దకు ఆ తాకట్టు వస్తువును తెచ్చియిచ్చును. 12 ఆ మనుష్యుడు బీదవాడైన యెడల
నీవు అతని తాకట్టును ఉంచుకొని పండుకొనకూడదు.అతడు తన బట్టను వేసికొని పండుకొని నిన్ను దీవించునట్లు సూర్యుడు అస్తమించు
నప్పుడు నిశ్చయముగా ఆ తాకట్టు వస్తువును అతనికి మరల అప్పగింపవలెను. 13 అది నీ దేవుడైన యెహోవా దృష్టికి నీకు నీతియగును.

**Deuteronomy 24 :*Of divorce. Of new-married persons, Of man-stealers, Of pledges.*** 24:1
When a man hath taken a wife, and married her, and it come to pass that she find no favour in his eyes, because he hath found
some uncleanness in her: then let him write her a bill of divorcement, and give *it* in her hand, and send her out of his house. 24:2
And when she is departed out of his house, she may go and be another man's *wife.* 24:3 And *if* the latter husband hate her, and
write her a bill of divorcement, and giveth *it* in her hand, and sendeth her out of his house; or if the latter husband die, which took
her to *be* his wife; 24:4 Her former husband, which sent her away, may not take her again to be his wife, after that she is defiled;
for that *is* abomination before the LORD: and thou shalt not cause the land to sin, which the LORD thy God giveth thee *for* an
inheritance. 24:5 When a man hath taken a new wife, he shall not go out to war, neither shall he be charged with any business:
*but* he shall be free at home one year, and shall cheer up his wife which he hath taken. 24:6 No man shall take the nether or the
upper millstone to pledge: for he taketh *a man's* life to pledge. 24:7 If a man be found stealing any of his brethren of the children
of Israel, and maketh merchandise of him, or selleth him; then that thief shall die; and thou shalt put evil away from among you.
24:8 Take heed in the plague of leprosy, that thou observe diligently, and do according to all that the priests the Levites shall
teach you: as I commanded them, so ye shall observe to do. 24:9 Remember what the LORD thy God did unto Miriam by the
way, after that ye were come forth out of Egypt. 24:10 When thou dost lend thy brother any thing, thou shalt not go into his house
to fetch his pledge. 24:11 Thou shalt stand abroad, and the man to whom thou dost lend shall bring out the pledge abroad unto
thee. 24:12 And if the man *be* poor, thou shalt not sleep with his pledge: 24:13 In any case thou shalt deliver him the pledge again
when the sun goeth down, that he may sleep in his own raiment, and bless thee: and it shall be righteousness unto thee before the
LORD thy God.

## కూలివానిని బాధింపకూడదు.

14 నీ సహోదరులలో నేమి నీ దేశమందలి నీ గ్రామములలోనున్న పరదేశులలో నేమి దీనదరిద్రుడైన కూలివానిని బాధింప
కూడదు. ఏనాటికూలి ఆ నాడియ్యవలెను. 15 సూర్యుడు అస్తమింపక మునుపు వానికియ్యవలెను. వాడు బీదవాడు గనుక దానిమీద
ఆశ పెట్టుకొనియుండును. వాడు నిన్నుబట్టి యెహోవాకు మొఱపెట్టునేమో అది నీకు పాపమగును. 16 కుమారుల దోషమునుబట్టి
తండ్రులకు మరణశిక్ష విధింపకూడదు, తండ్రుల దోషమునుబట్టి కుమారులకు మరణశిక్ష విధింపకూడదు. ఎవని పాపము నిమిత్తము
వాడే మరణశిక్ష నొందును. 17 పరదేశికేగాని తండ్రిలేనివానికేగాని న్యాయము తప్పి తీర్పు తీర్చకూడదు. విజధవరాలి వస్త్రమును
తాకట్టుగా తీసికొనకూడదు. 18 నీవు ఐగుప్తులో దాసుడవైయుండగా నీ దేవుడైన యెహోవా నిన్ను అక్కడనుండి విమోచించెనని

జ్ఞాపకము చేసికొనవలెను. అందుచేత ఈ కార్యము చేయవలెనని నీకాజ్ఞాపించుచున్నాను. 19 నీ పొలములో నీ పంట కోయుచున్నప్పుడు
పొలములో ఒక పని మరచినపోయిన యెడల అది తెచ్చుకొనుటకు నీవు తిరిగి పోకూడదు. నీ దేవుడైన యెహోవా నీవు చేయు
పనులన్నిటిలోను నిన్ను ఆశీర్వదించునట్లు అది పరదేశులకును తండ్రి లేనివారికిని విధవరాండ్రకును ఉండవలెను. 20 నీ ఒలీవపండ్లను
ఏరునప్పుడు నీ వెనుకనున్న పరిగెను ఏరుకొనకూడదు; అవి పరదేశులకును తండ్రిలేని వారికిని విధవరాండ్రకును ఉండవలెను.
21 నీ ద్రాక్షపండ్లను కోసి కొనునప్పుడు నీ వెనుకనున్న పరిగెను ఏరుకొనకూడదు; అది పరదేశులకును తండ్రిలేనివారికిని విధవ
రాండ్రకును ఉండవలెను. 22 నీవు ఐగుప్తు దేశమందు దాసుడవైయుంటివని జ్ఞాపకము చేసికొనుము. అందుచేత ఈ కార్యము చేయ
వలెనని నీకాజ్ఞాపించుచున్నాను.

***Of justice and generosity.*** 24:14 Thou shalt not oppress an hired servant *that is* poor and needy, *whether he be* of thy brethren, or of thy strangers that *are* in thy land within thy gates: 24:15 At his day thou shalt give *him* his hire, neither shall the sun go down upon it; for he *is* poor, and setteth his heart upon it: lest he cry against thee unto the LORD, and it be sin unto thee. 24:16 The fathers shall not be put to death for the children, neither shall the children be put to death for the fathers: every man shall be put to death for his own sin. 24:17 Thou shalt not pervert the judgment of the stranger, *nor* of the fatherless; nor take a widow's raiment to pledge: 24:18 But thou shalt remember that thou wast a bondman in Egypt, and the LORD thy God redeemed thee thence: therefore I command thee to do this thing. 24:19 When thou cuttest down thine harvest in thy field, and hast forgot a sheaf in the field, thou shalt not go again to fetch it: it shall be for the stranger, for the fatherless, and for the widow: that the LORD thy God may bless thee in all the work of thine hands. 24:20 When thou beatest thine olive tree, thou shalt not go over the boughs again: it shall be for the stranger, for the fatherless, and for the widow. 24:21 When thou gatherest the grapes of thy vineyard, thou shalt not glean *it* afterward: it shall be for the stranger, for the fatherless, and for the widow. 24:22 And thou shalt remember that thou wast a bondman in the land of Egypt: therefore I command thee to do this thing.